గ్రంథావిష్కరణ

చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జరుగుతున్న సాహితీ సప్తాహం కార్యక్రమంలో భాగంగా సోమవారం పద్మశ్రీ అవార్డు గ్రహీత కొలకలూరి ఇనాక్ రచించిన దిక్కులేనోడు గ్రంథావిష్కరణ చేస్తున్న తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి, చిత్రంలో గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, రచయిత కొలకలూరి ఇనాక్, రేవూరి అనంత పద్మనాభ రావు, ఆచార్య అరుణకుమారి, డాక్టర్ కోయి కోటీశ్వరరావు, సంగీత గురువు బాలసుష్మ, గానసభ పాలక మండలి సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు

- ముషీరాబాద్, జూలై 3

లాలాపేటలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు

సీఎం కేసీఆరే గురువు

గురుపౌర్ణమిని పురస్కరించుకొని లాలాపేట చౌరస్తా వద్ద సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయశంకర్ స్టేడియం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన సీఎం కేసీఆరే మన గురువు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

- అడ్డగుట్ట, జూలై 3

ప్రొ.లింబాద్రికి అభినందనలు

మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా నియమితులైన ప్రొఫెసర్ ఆర్ లింబాద్రిని సోమవారం అభినందిస్తున్న ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున, చిత్రంలో టీఎస్ పీఎస్సీ పూర్వచైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి

వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖ సినీ దర్శకుడు వి.ఎన్.ఆదిత్య

మేడిపల్లిలో బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

పీర్జాదిగూడ, జూలై 3 : సమాజమంతా బాగుపడాలని కోరుకునేది బ్రాహ్మణ జాతి ఒక్కటేనని ప్రముఖ సినీ దర్శకులు వి.ఎన్.ఆదిత్య అన్నారు. సోమవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి ఎం కన్వెన్షన్ హాల్‌లో బ్రాహ్మణ సంక్షేమ వేదిక ప్రతినిధుల ఆధ్వర్యంలో బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేశారు. సుమారు 1000 మంది బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎర్రాప్రగడ రామకృష్ణ, ప్రముఖ ప్రవచన కర్త అనంతలక్ష్మి, విష్ణు శ్రీకాంత్, అర్చకులు లక్ష్మీ నరసింహచార్యులు, బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాల శ్రీనివాస్, పావని శర్మ, రాము, రవికుమార్, అచ్యుత్, సురేశ్, సుబ్బారావు, శారద, ఉజ్వల, ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాలతో నిలువెత్తు రూపం

6 అడుగుల ఎత్తు, 4 అడుగుల వెడల్పుతో ఆర్టిస్టులు గొట్టేటి బాలకృష్ణ, అతని కూతురు సాయిశ్రీలు నవధాన్యాలతో రూపొందించిన మంత్రి కేటీఆర్ చిత్రపటాన్ని సోమవారం మంత్రి కేటీఆర్‌కు అందజేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, చిత్రంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

బోనాల ఉత్సవ అవార్డులు ప్రదానం

రవీంద్రభారతి, జూలై3 : ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు. బోనాల పండుగ సందర్భంగా మహంకాళి మహేశ్ గౌడ్‌కు బోనాల ఉత్సవ అవార్డుల ప్రదానోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బండ ప్రకాశ్ మాట్లాడుతూ బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు అమ్మవారి ఆలయాలకు నిధులు కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన లాల్ దర్వాజా బోనాలను మహేశ్‌గౌడ్ ఎంతో అద్భుతంగా నిర్వహిస్తారని తెలిపారు. బోనాల ఉత్సవాలలో విశిష్ట సేవలు అందించిన అన్ని వర్గాల వారిని సన్మానించుకోవడం అభినందనీయమన్నారు. ప్రముఖ సంఖ్యా శాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో సింహవాహిని మహంకాళి దేవాలయం చైర్మన్ రాజేందర్ యాదవ్, బోనం శ్యామల, మహంకాళి మహేశ్‌గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు అరవింద్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కే.వెంకటేశ్, వైస్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

బోనాల ఉత్సవ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో మాట్లాడుతున్న మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ తదితరులు

విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ స్టోర్ ప్రారంభం

సిటీబ్యూరో, జులై 3 (నమస్తే తెలంగాణ) : జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నంబర్-36లో విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ తొలి స్టోర్‌ను ప్రముఖ సినీనటి మంచు లక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఫ్యాషన్ షోలో పలువురు మోడల్స్ సరికొత్త ఆభరణాలను ధరించి సందడి చేశారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సుమంత్ వైష్ణవి, సీఈవో సింధూజ, డైరెక్టర్లు శ్రీనివాసరావు, రవికుమార్, రితేశ్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ షోరూమ్‌లో ఆభరణాలను ప్రదర్శిస్తున్న సినీ నటి మంచు లక్ష్మి, ఎండీ సుమంత్ వైష్ణవి తదితరులు

రామకృష్ణ మిషన్ సాదు సంఘ ఆవిర్భావ గాథ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న స్వామి బోధమయానంద

రామకృష్ణమఠ్‌లో గురుపూర్ణిమ

సిటీబ్యూరో, జులై 3 (నమస్తే తెలంగాణ)/ కవాడిగూడ : ఆధ్యాత్మిక మార్గంలో ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద అన్నారు. సోమవారం రామకృష్ణ మఠ్‌లో కన్నుల పండువగా గురుపూర్ణిమ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్వామి బోధమయానంద మాట్లాడుతూ.. అన్ని రకాల మానసిక ఇబ్బందులను, అవరోధాలను గురువులు దాటిస్తారని చెప్పారు. అనంతరం రామకృష్ణ మిషన్ సాదు సంఘ ఆవిర్భావ గాథ పుస్తకాన్ని స్వామి బోధమయానంద ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఆచార్య ఎల్లూరి శివారెడ్డికి సినారె పురస్కారం ప్రదానం

తెలుగు యూనివర్సిటీ, జూలై 3 : రసమయి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డాక్టర్ సి.నారాయణ రెడ్డి 92వ జయంతిని సోమవారం సాయంత్రం అబిడ్స్ తిలక్‌రోడ్డులోని తెలంగాణ సారస్వత పరిషత్తులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినారె పేరిట నెలకొల్పిన పురస్కారాన్ని సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డికి ప్రదానం చేసి సన్మానించారు. పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పద్మభూషణ్ డాక్టర్ కే.ఐ వరప్రసాదరెడ్డి, సాహితీవేత్తలు డాక్టర్ తిరుమల శ్రీనిసాచార్య, డాక్టర్ జే. చెన్నయ్య పాల్గొన్నారు. సినారె సాంస్కృతిక వారసత్వాన్ని పరిషత్తు ద్వారా కొనసాగిస్తున్న శివారెడ్డి కృషిని వారు కొనియాడారు. రసమయి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం.కే. రాము నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. గాయనీ గాయకులు చింతలపాటి వెంకట సురేశ్, పద్మశ్రీ, త్యాగరాజు గానం ఆహుతులను అలరించారు. డాక్టర్ సినారె నృత్య గీతానికి ప్రముఖ నృత్య గురువు ముసునూరి ఇందిర శిష్య బృందం నర్తించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డికి సినారె పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరిస్తున్న వక్తలు